క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించండి

ఓబులవారిపల్లి: మంగంపేట గనుల విస్తారణలో ఇళ్లు, భూములు కోల్పోయిన నిర్వాసితుల కుటుంబాలకు ఆదుకోవాలని మంగంపేట నిర్వాసిత కుటుంబాలు, ఉప సర్పంచ్ కొలూరి మధుసూదన్‌రెడ్డి శనివారం ఎండీ వీజీ వెంకటరెడ్డికి వినతిపత్రం అందజేశారు. నిర్వాసిత కుటుంబాల జీవనోపాధి కోసం ఏపీఎండీసీ గతంలో ప్రతి కుటుంబానికి 300 టన్నుల బెరైటీస్ ఖనిజాన్ని ఇచ్చేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలూరు నారాయణరెడ్డి, గల్లా శ్రీనివాసులు, గల్లా శ్రీధర్, గల్లా నారాయణ పాల్గొన్నారు.

తోట ధ్వంసం

రాజంపేట : కడప-రేణిగుంట హైవే సమీపంలో ఊటుకూరు గ్రామ పరిధిలో ఉన్న తన ఆకు తోటను, పంప్‌షెడ్‌ను ధ్వంసం చేశారని వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడు చెంగల్రాజు ఆరోపించారు. 30 ఏళ్ల నుంచి తన అనుభవంలో ఉన్న భూమిని కబ్జా చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని ఎస్‌ఐ భక్తవత్సలం పరిశీలించారు.

కబడ్డీ పోటీల్లో ప్రతిభ

రాజంపేట: చిత్తూరు జిల్లా పాలసముద్రంలోని పీఎస్‌ఎం స్పోర్ట్స్ క్లబ్ నిర్వహించిన కబడ్డీ పోటీలలో ఏఐటీఎస్ విద్యార్థులు ద్వితీయబహుమతిని సాధించారు. శనివారం ఈ మేరకు వారిని ఏఐటీఎస్ వైస్‌చర్మన్ చొప్పా ఎల్లారెడ్డి అభినందించారు. పీడీ నాగముని పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

ఓబులవారిపల్లి: బాలిరెడ్డిపల్లె గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎస్ సిద్దారెడ్డి(47) కుటుంబానికి వైఎస్సార్ బీమా పదివేల రూపాయలు శనివారం కుటుంబ సభ్యులకు సచివాలయ సిబ్బంది వైఎస్సార్ సీపీ నాయకులు బాబురెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బిందు మాట్లాడుతూ వైఎస్సార్ బీమా పథకం ద్వారా మృతుని కుటుంబానికి లక్షరూపాయలు అందుతాయని.. ప్రస్తుతం అంతిమ సంస్కారాల కోసం మృతుని భార్య నామిని లక్ష్మీదేవికి పదివేల రూపాయలు అంజేశామని తెలిపారు.

ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా సునీల్

నందలూరు (రాజంపేట) : నందలూరు వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా భూపాలం సునీల్‌ను ఆర్యవైశ్య కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకటకుమార్, చలపాటి నరసింహశెట్టి, సెక్రటరీ గెలివి నాగసురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి

రాయచోటి అర్బన్ : ఉద్యోగ,ఉపాధ్యాయులకు వెంటనే బకాయిలు చెల్లించాలని, జీపీఎస్‌ను రద్దు చేయాలని ఉపాధ్యాయసంఘాల నేతలు పిల్లి రామక్రిష్ణ, భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, ఆర్.వి. రమణ, మధు సూదన్‌లు డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారంలో పాలకులు చూపుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శనివారం వారు కలెక్టరేట్ ఎదుట నిరసనదీక్ష చేపట్టారు. ఉపాధ్యాయ సంఘం నేతలు జగన్‌మోహన్ రెడ్డి, రవీంద్రనాథరెడ్డి, గోపిక్రిష్ణ, జగదీష్, శేఖర్‌రెడ్డి, రామాంజులు, మురళి, అంజద్, మహేశ్వరరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

దాడులను ఆపాలి

లక్కిరెడ్డిపల్లి: పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని శాంతి సంఘం ఆధ్వర్యంలో స్థానిక మసీదు నుంచి మూడురోడ్ల కూడలి వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాయచోటి నియోజకవర్గం కార్య దర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రూరమైన వైమానిక దాడులు చేయడం ద్వారా చిన్న పిల్లలు, మహిళలు, అమాయక ప్రజలు బలవుతున్నారన్నారు.వైఎస్సార్‌సీపీ నాయకులు అమీర్, ముక్తిర్ అహ్మద్, ఫరీద్ బాబా పాల్గొన్నారు.

కరుణించవమ్మా.. కనకదుర్గమ్మా

దసరా ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. అమ్మవారి ఆలయాలు భక్తజన సంద్రంతో కళకళలాడుతున్నాయి. 'కరుణించవమ్మా.. కనకదుర్గమ్మా..' అంటూ భక్తులు శరణు వేడుకుంటున్నారు. రాయచోటి, రాజంపేట, కోడూరు నియోజకవర్గాల్లోని అమ్మవారి ఆలయాల్లో శనివారం వివిధ రూపాల్లో అమ్మవారు భక్తులను దర్శనమిచ్చారు.

– సాక్షి, నెట్‌వర్క్


చిట్వేలి: త్రిపుర సుందరీ దేవి అలంకారంలో శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు


లక్కిరెడ్డిపల్లి: లలితాదేవి అలంకారంలో దర్శనమిస్తున్న సర్వమంగళాదేవి అమ్మవారు


రాజంపేట నాగిరెడ్డిపల్లి గ్రామంలో మీనాక్షి దేవి అలంకారంలో దర్శనమిస్తున్న వాసవీమాత


పెనగలూరు: ప్రత్యేక అలంకారంలో కామాక్షమ్మ మాత


మోహినీ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్న మారమ్మతల్లి అమ్మవారు


చిన్నమండెంలో శ్రీ సరస్వతీదేవి అలంకారంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారు


రాయచోటి పట్టణం చౌడేశ్వరీ దేవి ఆలయంలో మహాలక్ష్మీ అవతారంలో అమ్మవారు


సిద్దవటం:లలితా త్రిపురసుందరి దేవి అలంకరణలో దుర్గా మాత అమ్మవారు


రాజంపేట టౌన్: మీనాక్షీదేవిగా వాసవీమాత


సంబేపల్లి: శ్రీలలిత త్రిపురసుందరి దేవిని దర్శించుకుంటున్న భక్తులు


ఓబులవారిపల్లె: చిన్మయాశ్రమంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న విద్యార్థులు

జనం మెచ్చేలా సంక్షేమ పాలన

పుల్లంపేట : జనం మెచ్చేలా ముఖ్యమంత్రి జగనన్న పాలన సాగిస్తున్నారని ప్రభుత్వవిప్, రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రొంపోరుపల్లి, డేగావాండ్లపల్లి, రామసముద్రం అరుంధతివాడ, హరిజనవాడ గ్రామాలలో వైఎస్సార్ సీపీ నాయకులు చుక్కా రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదిన సూర్యోదయానికి ముందుగానే పెన్షన్ పొందుతున్న అవ్వా, తాతలు .. జగన్ మోహన్ రెడ్డి చల్లగా ఉండాలని దీవిస్తున్నారన్నారు. అర్హులైన వారు తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుంటే తమ దృష్టికి తీసుకువచ్చే ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తామన్నారు. ప్రజలందరూ తప్పకుండా మరోసారి మన జగనన్నను దీవించాలని కోరారు. అనంతరం డేగావాండ్లపల్లికి చెందిన సుబ్రమణ్యం అనే వ్యక్తికి కాలు విరగడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. రామసముద్రం పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను వారు పరిశీలించారు. నియోజకవర్గ వైఎస్సార్ సిపి నాయకులు మల్లికార్జున రెడ్డి, మూగా వెంకటరెడ్డి, ఆర్ నాగేశ్వరరావు, సూరిబాబు, ఎం శంకర్ రెడ్డి, బికే మణి, బోగా పార్థసారథి, ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ సానేశేఖర్, తహశీల్దార్ నరసింహ కుమార్, ఎంపీడీఓ రఘురాం పాల్గొన్నారు.


ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, కొల్లం గంగిరెడ్డి

కల్యాణం... కమనీయం

రాజంపేట టౌన్: మండలంలోని చుండువారిపల్లెలో ఈనెల 19 నుంచి జరుగుతున్న వేంకటేశ్వర స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. తొలుత కల్యాణ ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాలతో, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక వేదికపై కొలువుదీర్చారు. ప్రముఖ పురోహితులు బ్రహ్మశ్రీ నాగుల దుర్గాప్రసాద్‌శర్మ, అవధానం కుమార్‌శర్మ ఆధ్వర్యంలో కల్యాణ క్రతువును క్రమంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలి రావడంతో ఆ గ్రామంలో ఎటుచూసిన భక్తుల సందడి కనిపించింది. కల్యాణం అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం కల్యాణ ఉత్సవ మూర్తులు పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.


వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని జరిపిస్తున్న వేదపండితులు


కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

జగనన్న ఆరోగ్య రక్ష ప్రజలకు శ్రీరామరక్ష

వీరబల్లి(రాజంపేట) : జగనన్న ఆరోగ్యరక్ష ప్రజలకు శ్రీరామరక్ష అని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి అన్నారు. శనివారం సోమవారం పంచాయతీలోని పుత్తావాండ్లపల్లెలో నిర్మించిన సచివాలయం, రైతుభరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. అనంతరం జగనన్న ఆరోగ్యరక్ష కార్యక్రమం తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాలు మేలు చేకూరే విధంగా సంక్షేమ కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందన్నారు. వైద్య, విద్యకు పెద్దపీట వేసి, దేశంలోనే ఆదర్శసీఎంగా నిలిచారన్నారు. ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి, వీఆర్ సంస్థల అధినేత వీఆర్‌రెడ్డి, సర్పంచి సాయినేహారెడ్డి, సీనియర్ నాయకుడు వీరనాగిరెడ్డి, మదుసూదనరెడ్డి, కుళాయిరెడ్డి, పద్మనాభరెడ్డి, మండలస్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుసేన్, రూరల్‌సీఐ తులసీరాం, ఎంపీడీఓ మల్లీశ్వరీ, తహసీల్దారు మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పేదలకు సీఎం సహాయనిధి ఒక వరం

రాజంపేట: పేదలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం మేడాభవన్‌లో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తన వంతుగా నియోజకవర్గంలో వేలాది మంది పేదలకు ఆర్థికసాయంను అందిస్తున్నానన్నారు. సుండుపల్లె లోనూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. రాజంపేటకు చెందిన సత్యస్వరూపకు రూ.4లక్షలు, సుండుపల్లె పఠాన్ నజీర్‌ఖాన్‌కు రూ.15వేలు, నందలూరు మండల నాగిరెడ్డిపల్లె అర్బన్‌లో గ్రాండ్‌రోడ్‌లో ఉంటున్న షాజహాన్‌కు రూ.80వేలు అందజేశారు. నాయకులు ప్రదీప్ రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.


వీరబల్లిలో విలేజ్‌క్లినిక్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడా, ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి

రామరాజ్యంలా జగనన్న పాలన

రాయచోటి అర్బన్ :రామరాజ్యంలా జగనన్న పరిపాలన సాగుతోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాయచోటి మున్సిపాలిటీ బోస్‌నగర్ సచివాలయం పరిధిలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్‌చైర్మన్ దశరథరామి రెడ్డిలతో కలసి శ్రీకాంత్‌రెడ్డి గడప గడపకు కార్యక్రమాన్ని చేపట్టారు. సాయిగణేష్‌వీధి, వెంకటేశ్వరవీధి, ఉమామహేశ్వర వీధి, సరస్వతినగర్, ఎస్ఆర్‌స్ట్రీట్, ఠాగూర్‌స్ట్రీట్‌లో శ్రీకాంత్‌రెడ్డి ఇంటికి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు.

మహిళా బంధు సీఎం జగన్

మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేయడం ద్వారా సీఎం జగనన్న మహిళాబంధుగా పేరుగాంచారన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి వారికి గౌరవం కల్పించడం ఒక్క జగనన్నకే సాధ్యమన్నారు. పొదుపుసంఘాల అక్కాచెల్లెమ్మలకు బాసటగా నిలిచేందుకు వైఎస్ఆర్ ఆసరా, చేయూత, సున్నావడ్డీ, బ్యాంకు లింకేజి తదితర థపకాలను ఏర్పాటు చేశారన్నారు.

జిల్లా కేంద్రంతో రాయచోటి అభివృద్ధి

రాయచోటిని జిల్లాకేంద్రంగా ఏర్పాటు చేయించడం ద్వారా పట్టణం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. భూగర్భడ్రైనేజి, అదనపు తాగునీటి పథకాలు, రహదారుల విస్తరణ, విద్యాలయాల ఏర్పాటు, రాయచోటి అసుపత్రిని వందపడకలకు అప్‌గ్రేడ్ చేయించడం, పట్టణ సుందరీకరణ, ఆర్‌టిసి బస్టాండ్ విస్తరణ తదితర ఎన్నో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నేతలు హబీబ్‌ఖాన్, డిసిసిబి డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, ఫయాజ్ అహమ్మద్, జానం రవీంద్ర, విజయభాస్కర్, సంజీవ, జగదీష్‌రెడ్డి, శేఖర్, మున్సిపల్ డిఈ సుధాకర్, ఆర్ఐ మల్లిఖార్జున, రెవెన్యూ డిటి రామాంజనేయులుతో పాటు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం

సంబేపల్లి : ఎన్నికలలో ఇచ్చిన హామీలను తొంభై తొమ్మిది శాతానికిపైగా నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని సంబేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రజల సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. శనివారం ఎంపీపీ ఆవుల నాగ శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన సంబేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తొంభై తొమ్మిది శాతానికిపైగా నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల అక్కడక్కడ నెలకొన్న తాగునీటి ఇబ్బందులను పరిష్కరిస్తామన్నారు. జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు.

ఎంపీడీఓ కార్యాలయాన్ని అన్ని హంగులతో ఆధునీకరించడం అభినందనీయం..

సంబేపల్లి ఎంపీడీఓ కార్యాలయాన్ని అన్ని హంగులతో ఆధునీకరించడం అభినందనీయమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఆధునీకరించిన గదులను డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్ రెడ్డి, ఎంపీపీ ఆవుల నాగ శ్రీలక్ష్మి, జడ్పీటీసీ కవిత, వైఎస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి చిదంబర్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, రమేష్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్‌లు రామచంద్ర, రఘునాథరెడ్డి, నాగభూషణ్ రెడ్డి, వెంకటరమణ నాయక్, ఎంపీటీసీలు శ్రీధర్ రెడ్డి, వరలక్ష్మీ, రామరాజు, సీతమ్మ, మీసాల భాగ్యమ్మ, భద్రయ్య, కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్ హుస్సేన్, ఎంపీడీఓ నరసింహులు, తహశీల్దార్ మహేశ్వరీ బాయ్ పాల్గొన్నారు.


మహిళకు ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి


ఎంపీడీఓ కార్యాలయంలో ఆధునీకరించిన గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

ప్రజలకు వరం.. ఆయుష్మాన్ ఆరోగ్యశ్రీ

రాయచోటి : ఆయుష్మాన్ భారత్ , వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ప్రజల ఆరోగ్యానికి వరం లాంటిదని యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ యర్రపు రెడ్డి విశ్వనాథ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి రూరల్ మండలం దిగువ అబ్బవరం గ్రామ సచివాలయంలో సర్పంచ్ ప్రభావతి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం కార్యదర్శి సాదు శ్రీనివాస్‌రెడ్డి, ఏఎన్ఎంలతో కలిసి గ్రామ వలంటీర్లకు ఆయుష్మాన్ భారత్ కార్డులను అందజేసి.. ప్రజలకు పంపిణీ ఆదేశించారు. ఈ పథకం కింద దేశంలోని ఏదైనా ఎంపానెల్ చేయబడిన ఆసుపత్రులలో ఆభా కార్డు హోల్డర్, వారి కుటుంబసభ్యులకు సంవత్సరానికి రూ.5 లక్షల వరకు ఉచితంగా వైద్యం పొందవచ్చని తెలిపారు. ఏదైనా సహాయం కోసం ఫిర్యాదును ఇవ్వడానికి లేదా కార్డు హోల్డర్ సమీపంలోని ఆయుష్మాన్‌భారత్ ప్రధానమంత్రి జనయోజన వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఎంపానెల్ ఆసుపత్రుల గురించి మరింత తెలుసుకోవడానికి వైద్య ఆరోగ్య శాఖను సంప్రదించాలన్నారు. డాక్టర్ శారద, ఎంపీడీఓ మల్‌రెడ్డి, వైసీపీ నాయకుడు తిరుపాల్‌నాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలి

రామాపురం : నవంబర్ 1వ తేదీ నుంచి ప్రతి గ్రామంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కార్యక్రమాలను ఇంటింటా పోయి వివరించాలని మార్కెట్‌యార్డు ఛైర్మన్ విశ్వనాథరెడ్డి చెప్పారు. శనివారం మండల కేంద్రంలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, గృహసారథుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి మాట్లాడారు. మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, బాబు, సహకార సంఘం అధ్యక్షుడు పెద్దిరెడ్డి, సర్పంచులు నాగభూషణ్‌రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నిధులు రికవరీ చేయండి

ఓబులవారిపల్లె : మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగిన నిధులను వెంటనే రికవరీ చేయాలని ఏపీడీ రవికుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యలయం ప్రంగణంలో 18వ విడత 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల నాగమ్మ హాజరయ్యారు. మండలంలో దాదాపు పది కోట్ల రూపాయల పనులు జరగగా అందులో ఉపాధిహామీకి సంబంధించి రూ. 7 కోట్లు, పంచాయ తీరాజ్‌కు సంబంధించి రూ. 3 కోట్ల పనులు చేశారు. ఇందులో అవకతవకలు ఉన్నట్లు గమనించి దాదాపు 42 వేల రూపాయలు రికవరికి ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఏంపీడీఓ విజయారావు, ఏపీడీ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.